


**1 నుండి అమల్లోకి నూతన చట్టాలు**


# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

శుక్రవారం | 28 జూన్, 2024 | పేజీలు : 04


### గుడుంబా తయారీ కేంద్రాలపై
## ఎక్సైజ్ పోలీసుల దాడులు



**ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం**

నాటుసార తయారీ కేంద్రాలపై స్థానిక పోలీసులు ఎక్సైజ్, టాస్క్ ఫోర్స్ పోలీసులు సంయుక్తంగా దాడులు నిర్వహించారు. యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం కడపగండి తండాలో దాడులు నిర్వహించిన పోలీసులు 10 లీటర్ల నాటు సారాను ఆంబోతు షీలా, కాట్రోతు బుజ్జిల వద్ద నుండి స్వాధీనం చేసుకున్నారు. అనంతరం స్థానికంగానే నాటు సారా తయారు చేస్తున్నారన్న సమాచారంతో సుమారు 200 లీటర్ల బెల్లం పానకాన్ని కనిపెట్టి ధ్వంసం చేశారు. నాటసారాకు ఉపయోగించి ప్లాస్టిక్ డ్రమ్ములు, ఇతర పాత్రలను స్వాధీనం చేసుకొని సంబంధిత వ్యక్తులపై కేసులు నమోదు చేశారు. అనంతరం గ్రామంలో నాటు సారా నిర్మూలనకు తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన ర్యాలీని నిర్వహించారు. ఈ దాడులలో రామన్నపేట ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆర్ బాలాజీ నాయక్, ఎక్సైజ్ ఎస్సై ఎన్ శంకర్, డిస్టిక్ టాస్క్ ఫోర్స్ సీఐ బి. రాధా కిషన్, స్థానిక ఎస్సై జగన్, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కలెక్టర్ వర్సెస్ ప్రభుత్వ డాక్టర్లు





**ప్రజాపక్షం/నల్లగొండ ప్రతినిధి**

జిల్లా జనరల్ ఆసుపత్రిలో పనిచేసే వైద్యులకు, జిల్లా కలెక్టర్‌కు వార్ నడుస్తుంది. ఆసుపత్రికొచ్చే పేదలకు మెరుగైన వైద్యం.. సౌకర్యాలు కల్పించేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టిన జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డిపై ఆసుపత్రిలో పనిచేస్తున్న వైద్యులు, ప్రొపెసర్లు, వైద్య సిబ్బంది తమపై పెత్తనం చెలాయించేందుకు క్యాడర్ లేని అధికారులను నియమించడం ఏమిటని వైద్యులు, వైద్య సిబ్బంది విధులను బహిష్కరించి గురువారం నిరసనకు దిగారు. నల్లగొండ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని నూతనంగా బాధ్యతలు స్వీకరించిన జిల్లా కలెక్టర్ గత ఐదు రోజుల క్రితం అకస్మికంగా తనిఖీ చేసి రోగులకు వైద్యులు అందించే వైద్యంపై అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో మౌలిక సదుపాయాలు కనీసం తాగడానికి నీళ్లు లేక రోగులు పడుతున్న ఇబ్బందులను చూసి మరుసటిరోజు వైద్యులు, ప్రొపెసర్లు అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి ఆసుపత్రిలో మెరుగైన వైద్యం అందించేందుకు రోజుకొక అధికారి తనిఖీ చేసే విధంగా ఉత్తర్వులు జారీ చేశారు. దీనిపై వైద్య అధికారులు తీవ్ర నిరసన తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గురువారం జిల్లా జనరల్ ఆసుపత్రిని సందర్శించడానికి వెళ్లడంతో నిరసన వ్యక్తం చేస్తున్న డాక్టర్లు, ప్రొఫసర్లు విభాగాల అధిపతులతో మాట్లాడారు. కేవలం ఆసుపత్రిలో శానిటేషన్ ,టాయిలెట్స్, డ్రింకింగ్ వాటర్ వంటి మౌలిక సదుపాయాల కల్పన సేవల పై మాత్రమే జిల్లా అధికారులు పరిశీలన చేసి సమాచారం ఇచ్చేందుకు జిల్లా యంత్రాంగం ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందని, అంతేకానీ డాక్టర్లు, ప్రొఫసర్ల పనితీరు వారి వృత్తి పై కాదని ,అలాగే వారి పై ఎలాంటి నియంత్రణ అధికారాలు ఇవ్వలేదని స్పష్టం చేశారు. ఓపి ,స్పెషాలిటీ వార్డులకు సంబంధించి డాక్టర్ల హాజరు రిజిస్టర్ల పరిశీలన మాత్రమే చేయమని ఉత్తర్వులలో పేర్కొనడం జరిగిందని ,డాక్టర్లకు సంబంధించి వారి వృత్తికి సంబంధించి వారిపై ఎలాంటి ప్రశ్నలు అడగడం, లేదా ఇతర నియంత్రణకు ఎవరికి అధికారం ఇవ్వలేదని పేర్కొన్నారు. జిల్లా అధికారులకు ఇచ్చిన ఉత్తర్వులు సైతం కేవలం వీటన్నిటి పై పరిశీలన చేసి నివేదిక ఇవ్వాలని ప్రొఫార్మా డిజైన్ చేసి చెక్ లిస్ట్ ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు.డాక్టర్ల గదులు వారి సేవలపై ఎలాంటి తనిఖీ ఉండదని ఆయన స్పష్టం చేశారు హాజరు విషయం తప్ప డాక్టర్స్ పై తనిఖీకి ఉత్తర్వులలో ఎలాంటి ఆదేశాలు ఇవ్వలేదని స్థానిక సంస్థల ఆదనపు కలెక్టర్ వెల్లడించారు.ఈ కార్యక్రమంలో జెడ్పి సిఈఓ ప్రేమ్ కరణ్ రెడ్డి, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నిత్యానంద, డిసిహెచ్ఓ డాక్టర్ మాతృ నాయక్ ఉన్నారు.

## రూ.100 కోట్ల అవినీతిపై కౌన్సిల్‌లో ప్రశ్నించడం తప్పా?

ఇంకా ఏకపక్షంగానే అభివృద్ధి నిధుల కేటాయింపు ఏలా

మున్సిపల్ చైర్ పర్సన్, అధికారుల తీరును తప్పు పట్టిన కాంగ్రెస్ కౌన్సిలర్లు

**ప్రజాపక్షం/సూర్యాపేట:** బిఆర్ఎస్ పాలనలో గత పదేళ్లుగా రూ. 100 కోట్ల అవినీతి జరిగిందని దీనిపై తాము కౌన్సిల్‌లో ప్రశ్నిస్తే బిఆర్ఎస్ కౌన్సిలర్లు తప్పు పట్టడం ఏమిటని కాంగ్రెస్ కౌన్సిలర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం నిర్వహించిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశం అనంతరం కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, కౌన్సిలర్లు కొండపల్లి అఖిల, బైరు శైలేందర్, ఎడ్ల గంగాభవానిలు మీడియాతో మాట్లాడారు. హరితహారం పేరుతో రూ. 15కోట్లు, రోడ్ల నిర్మాణం, డివైడర్ల నిర్మాణంలో రూ. 85 కోట్ల అవినీతి జరిగిందని ఆరోపించారు. బిఆర్ఎస్ అధికారంలో లేకున్న మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ అధికారాన్ని అడ్డం పెట్టుకోని అధికారులతో కలిసి తమ పార్టీకి చెందిన 17 మంది కౌన్సిలర్లకు పట్టణ ప్రగతి నిధులను అభివృద్ధి పనుల కోసం రూ. 5లక్షలు కేటాయించారని చెప్పారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన 31 మంది కౌన్సిలర్లకు ఏ ఒక్కరికి నిధులు కేటాయించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వీలిన గ్రామాల జనాభా ప్రాతిపదికన అభివృద్ధి కోసం నిధులు కేటాయించాల్సి ఉన్నా పదేళ్ళలో ఏ నాడు అలా కేటాయించలేదన్నారు. కెటి అన్నారం, రాయినిగూడెం రోడ్లకు రూ. 5కోట్లు మంజూరు కాగా మాజీ మంత్రి, సూర్యాపేట శాసన సభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి తన బినామి కాంట్రాక్టర్ దండ శ్రీనివాస్‌రెడ్డితో అగ్రిమెంట్ చేసుకోని నేటికి పనులు ప్రారంభించలేదన్నారు. ఇదేమని ప్రశ్నిస్తే నిధులు మురిగిపోయాయని అధికారులు చెప్పడం విడ్డురంగా ఉందన్నారు. అధికారులు చైర్ పర్సన్ మాట వింటూ కాంగ్రెస్ కౌన్సిలర్లు చెప్పిన పనులు చేయడం లేదన్నారు. ఇటీవల పాత రహదారికి ప్యాచ్ వర్కుల కోసం రూ. 13లక్షలు పాత మున్సిపల్ కార్యాలయానికి మరో 30లక్షలు, నూతన కలెక్టరేట్ రోడ్డుకు 20లక్షలు నిధులు కేటాయించినదానిలో కూడా పెద్ద ఎత్తున అవినీతి జరిగిందని ఆరోపించారు. కౌన్సిల్ సమావేశంలో మొత్తం 59 అంశాలు ఉండగా 28 కలెక్టర్ సెక్షన్ 6కింద అమోదించామని చెబుతున్నారని అలాంటప్పుడు ఏజెండాలో ఎందుకు పెట్టలేదని ప్రశ్నించారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో పారిశుధ్య, ఇతర సమస్యల పరిష్కారానికి మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ సూర్యాపేట నియోజకవర్గ ఇన్ చార్జీ రాంరెడ్డి దామోదర్ రెడ్డి స్పెషల్ డవలప్ ఫండ్ కింద రూ. 3.35కోట్ల నిధులు ప్రభుత్వం కేటాయించేలా కృషి చేశారని చెప్పారు. ఈ సందర్భంగా ఆయనకు కౌన్సిలర్లు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గత ప్రభుత్వ హాయాంలో జరిగిన అవినీతిపై సమగ్ర విచారణ జరిపి నిజనిజాలను ప్రజల ముందు ఉంచుతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఎండి షఫిఉల్లా, చిన్న జహీర్, రాపర్తి శ్రీనివాస్, అనంతుల యాదగిరి, అన్నేపర్తి రాజేష్, ఎలిమినేటి అభినయ్, లక్ష్మి మకట్‌లాల్ ఉన్నారు.



## పాల సంఘం చైర్మన్‌గా పెద్ద యాదయ్య ఎన్నిక



**ప్రజాపక్షం/గుండాల :** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం వెల్మజాల గ్రామ కామేదేను పాల సంఘం చైర్మన్‌గా ఎలగందుల పెద్ద యాదయ్య రెండవ సారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో పాల సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని, రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానని, రైతులకు రుణసౌకర్యం కల్పించే విధంగా చర్యలు తీసుకుంటానని ఆయన తెలిపారు. గురువారం జరిగిన ఈ ఎన్నికల్లో బిఆర్‌ఎస్ పార్టీ నుండి ఏడు గురు డైరెక్టర్లు, కాంగ్రెస్ పార్టీనుండి ఐదుగురు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ఎంపి సభ్యత్వాన్ని రద్దు చేయాలి

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి :** ఎంఐఎం పార్టీ అధ్యక్షుడు హైదరాబాద్ లోక్ సభ సభ్యుడు అసదుద్దీన్ ఓవైసి పార్లమెంట్ సభ్యునిగా ప్రమాణం చేసిన సమయంలో రాజ్యాంగానికి విరుద్దంగా జై పాలస్తీనా అనే నినాదం చేసినందు వలన అతని లోక్ సభ సభ్యత్వాన్ని రద్దు చేయాలని భారతీయ జనతాపార్టీ యువ మోర్చా జిల్లా కార్యదర్శి భూత రాజు భరత్ ఒక ప్రకటనలో కోరారు. భారత దేశ పౌరుడిగా ఉంటూ విదేశి విదేయత కనబర్చడం భారత రాజ్యాంగానికి వ్యతిరేకం అని అన్నారు. ఓవైసి సభ్యత్వాన్ని వెంటనే రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## వంగాల నిరంజన్‌రెడ్డికి సన్మానం



**ప్రజాపక్షం/మిర్యాలగూడ:** వేములపల్లి గ్రామానికి చెందిన సీపీఐ మండల కార్యదర్శి జిల్లా యాదగిరి కుమారుడికి పట్టణంలోని అభ్యాస్ పాఠశాల యాజమాన్యం వారు తమ స్కూల్‌లో ఉచితంగా విద్యను అందించడంతోపాటు హాస్టల్ వసతి కల్పించి పదవ తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ చాటేలా సహకరించిన అభ్యాస్ స్కూల్ చైర్మన్ వంగాల నిరంజన్‌రెడ్డిని గురువారం సీపీఐ మండల కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద విద్యార్థికి విద్యను నేర్పి ఉత్తమ ఫలితాలు సాధించేలా కృషి చేసిన నిరంజన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా యాదగిరి, లింగానాయక్, వల్లంపట్ల వెంకన్న, పరమేశం తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ నిల్వ ఇసుక డంపులపై కేసు నమోదు

**ప్రజాపక్షం /నార్కట్ పల్లి :** మండలం పరిధిలోని అమ్మనబోలు గ్రామంలో అక్రమంగా ఇసుక డంపులు నిల్వ చేశరనే సమాచారం మేరకు నార్కట్‌పల్లి పోలీస్, రెవెన్యూ అధికారులు కలిసి అక్రమంగా నిల్వచేసిన ఇసుక డంపులను స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఇట్టి ఇసుక సుమారు 250 ట్రాక్టర్ల వరకు ఉంటుందని నార్కట్ పల్లి ఎస్ఐ అంతిరెడ్డి తెలిపారు. రెవెన్యూ ఇన్స్పెక్టర్ తరుణ్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడితే సహించేది లేదు




**ప్రజాపక్షం/ హాలియా :** విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న కేంద్ర ప్రభుత్వం తీరును నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పార్లమెంటు ముట్టడి నిర్వహించారు. గురువారం నిర్వహించిన ఈ ముట్టడిలో నల్లగొండ ఎంపి కుందూరు రఘువీర్ రెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నిర్వహించే నీట్ పరీక్షలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్రం లక్షల మంది విద్యార్థుల జీవితాలతో చలగాటం ఆడుతుందని, దీని బాధ్యత వహించి కేంద్ర విద్యా శాఖ మంత్రి తక్షణమే రాజీనామా చేయాలన్నారు. ప్రభుత్వం ఆర్భాటాల మీద ఉన్న దృష్టి 25 లక్షల పైచిలుకు విద్యార్థుల జీవితాల మీద లేదని, ఇంత మంది జీవితాలతో చెలగాటం ఆడడం సరికాదని, ఇప్పటికైనా విద్యార్థుల పట్ల, యువకుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. కేంద్ర ప్రభుత్వం నిర్వహించే పరీక్షను సక్రమంగా నిర్వహించాలని లేనిపక్షంలో కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ , ఎన్ ఎస్ యు ఐ, విద్యార్థి సంఘాలే కాకుండా పార్లమెంట్లో కాంగ్రెస్ ఎంపీలం దేశంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ,అనుబంధ సంఘాలు కలిసి పోరాటం చెయ్యడానికి సిద్ధం గా ఉన్నామన్నారు.ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గౌని రాజ రమేష్ యాదవ్ ,యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొర్ర రామ్ సింగ్ నాయక్ , యువజన కాంగ్రెస్ నాగార్జునసాగర్ నియోజకవర్గ అధ్యక్షులు పగడాల నాగ రాజు యాదవ్ ,దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ, మందుల సైదులు పాల్గొన్నారు.

## రక్తదాతలు ప్రాణదాతలుగా నిలుస్తారు



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** ప్రాణాపాయ స్థితిలో ఉన్న తోటి వారిని కాపాడడంలో రక్తదాతలు ప్రాణదాతలుగా నిలుస్తున్నారని నల్లగొండ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ గోలి అమరేందర్ రెడ్డి, ఐఎంఏ నీలగిరి బ్రాంచి డివిజన్ ఉపాధ్యక్షులు డాక్టర్ పుల్లారావులు అన్నారు. గురువారం ఐఎంఏ నీలగిరి, రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్, అపర్ణ బర్లో బ్యాంక్, లయన్స్ స్టార్ క్లబ్ వారి ఆధ్వర్యంలో పట్టణంలోని విఠల్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లో 9వ వార్షికోత్సవం సందర్భంగా స్వచ్ఛంద రక్తదాన శిబిరాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా విటల్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ డాక్టర్ పి విఠల్ బాబు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలని, ప్రతి ఆరు నెలలకు ఒకసారి రక్తదానం చేయడం వల్ల ఆరోగ్యంగా ఉంటారని పేర్కొన్నారు. రక్తదానం చేయడం వలన ఎంతో మంది ప్రాణాలను కాపాడవచ్చు అన్నారు. యువకులు ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని క్రమశిక్షణ అలవర్చుకోవాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో రక్తం అందుబాటులో లేకపోవడంతో ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పి శ్రీవాణి విఠల్, డాక్టర్ మూర్తి, డాక్టర్ పద్మ, డాక్టర్ సంధ్య, డాక్టర్ సుధాకర్, ఫార్మసిస్ట్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు పరమాత్మ, శ్రీనివాస్, విఠల్ హాస్పిటల్ డైరెక్టర్ ఈసం శ్రీకాంత్, చంద్రశేఖర్, హాస్పటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక సేవ చేసే వారికి ప్రజలలో గుర్తింపు



**ప్రజాపక్షం/మర్రిగూడ :** సామాజిక సేవ చేసే వారికి ప్రజలలో ఆదరణ మంచి గుర్తింపు వస్తుందని మర్రిగూడ ఎస్ఐ కె. రంగారెడ్డి అన్నారు. బేతల్ న్యూ లైఫ్ చర్చ్ వట్టి పెల్లి వారి సహకారంతో గురువారం ఖుదాబాక్స్ పల్లి గ్రామములో విద్యార్థులకు స్కూల్ బ్యాగులు సబ్ ఇన్స్పెక్టర్ కే రంగారెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సామాజిక సేవ సేవ చేసే వారికి సమాజంలో ఆదరణ మంచి గుర్తింపుతో పాటు గౌరవం లభిస్తుందని ఇలాంటి కార్యక్రమాలు చేసేందుకు ముందుకు రావాలని యువకులను కోరారు. గత మూడు సంవత్సరాలుగా బేతల్ న్యూ లైఫ్ చర్చ్ వట్టిపల్లి పాస్టర్ కృపాదానం 50 మంది విద్యార్థులకు ట్యూషన్ నిర్వహిస్తూ స్కూల్ బ్యాగులు, నోట్ బుక్స్, పెన్నులు, ప్రతి సంవత్సరము విద్యార్థినీ విద్యార్థులకు వారి భవిష్యత్తు కోసము ఉన్నత శిఖరాలకు ఎదిగి దేశాభివృద్ధిలో పాలుపంచుకోవాలని సంకల్పంతో పంపిణీ చేయడం జరుగుతుందని ఇలాంటి అవకాశాన్ని పేద విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు బూడిద సురేష్. మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఆకుల రఘుమయ్య, బిసి సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కుక్కడపు ముత్యాలు గౌడ్, ఎమ్మార్పీఎస్ జిల్లా ఇంచార్జ్ తిరుమలేష్, ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు మైలారపు రాజు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## అనుమతులు లేని పాఠశాలను తక్షణమే మూసివేయాలి



**ప్రజాపక్షం/కోదాడః** పట్టణంలోని న్యూవిజన్,ది నెక్స్ట్ జనరేషన్ స్కూల్‌ను తక్షణమే మూసివేయాలని టిఎస్‌ఏ రాష్ట్ర అధ్యక్షులు శ్రీకాంత్‌యాదవ్ ఆదేశాల మేరకు టిఎస్‌ఏ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్,సూర్యాపేట జిల్లా ఇంచార్జి మురళీ కృష్ణ అధ్యక్షతన గురువారం పాఠశాల ఆవరణలో ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా మురళీకృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా ఎలాంటి అనుమతులు లేకుండా పుస్తకాలు, యూనిఫామ్ అమ్ముతున్నారన్నారు.పాఠశాలలో సిబిఎస్ సిలబస్ ఉందని, విద్యార్థుల తల్లిదండ్రుల నుండి అత్యధిక ఫీజులు దండుకుంటున్నారని ఆరోపించారు. పాఠశాల అనుమతులన్ని న్యూ విజన్‌తో ఉంటాయి గా నీ విద్యార్థులకు అమ్మే పుస్తకాలు,టై,బెల్ట్,యూనిఫామ్ ఇతరత్రా అన్ని ఏకశిల పాఠశాల పేరుమీద ముద్రించి విద్యార్థులకు అధిక ధరలకు విక్రయిస్తున్నారని అన్నా రు. తక్షణమే పాఠశాలను మూసివేయాలన్నారు.కాగా ధర్నా విషయాన్ని తెలుసుకున్న ఎంఈవో సలీం షరీఫ్ పాఠశాల వద్దకు చేరుకుని పుస్తకాలు,యూనిఫామ్ అ మ్ముతున్న రూమ్‌లకు తాళాలు వేయించారు.గదుల్లో ఉన్న పుస్తకాలు, యూనిఫామ్స్‌ను పరిశీలించి వీటిని విక్రయించరాదని రెండు రూములకు తాళాలు వేసి సీల్‌వేసి సీజ్ చేశారు.ధర్నా కార్యక్రమంలో టిఎస్‌ఏ విద్యార్థి నాయకులు మేకల వీరబాబు,కాసాని వెంకటేష్,మేకల వీరేష్, పందిటి నవీన్‌కుమార్, గుండా రామిరెడ్డి, నమృత్ పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలి : గుత్తా



**ప్రజాపక్షం/దేవరకొండ :** ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని శ్రీ షిర్డి సాయిబాబా, జ్ఞాన సరస్వతి దేవి ఆలయ 18వ, అష్టాదశ వార్షిక బ్రహ్మోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలని, ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొనడం వలన మానసిక ప్రశాంతత, ఉల్లాసం లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, దేవేందర్, ఆలయ కమిటి చైర్మన్ సభ్యులు, నాయకులు ఆర్యవైశ్య సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఎమ్మెల్యే బాలునాయక్ పర్యటన

**ప్రజాపక్షం/డిండి:** దేవరకొండ ఎంఎల్‌ఏ నేనావత్ బాలునాయక్ శుక్రవారం డిండి మండలంలో పర్యటించనున్నారు. ఉదయం 10.30 గంటలకు డిండి ప్రాజెక్టు నుండి ఆయకట్టుకు ఎంఎల్‌ఏ నీటి విడుదల చేయనున్నారు. అనంతరం 11 గంటలకు మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో పాల్గొంటారని ఎంఎల్‌ఏ బాలునాయక్ పర్యటన విజయవంతానికి మండలంలోని ప్రజా ప్రతినిధులు, రైతులు, పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నల్లవెల్లి రాజేష్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వర్‌రావులు తెలిపారు.

## రాజగోపాల్‌రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలి

**ప్రజాపక్షం/చండూరుః** మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని కోరుతూ చండూరు మండలం శిర్ధపల్లి గ్రామానికి చెందిన మండల యువజన కాంగ్రెస్ నాయకుడు లింగోజు కిరణ్ కుమార్ తమిళనాడులోని అరుణాచలంలో గిరి ప్రదక్షిణలు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వంలో కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి లాంటి బలమైన నాయకుడు మంత్రివర్గంలో ఉంటే బడుగు బలహీన వర్గాలకు లబ్ధి చేకురుతుందని అన్నారు. తెలంగాణ అభివృద్ధిలో భాగస్వామ్యమై అభివృద్దే ధ్యేయంగా పని చేసే గొప్ప నాయకుడు రాజగోపాల్‌రెడ్డికి మంత్రి వర్గంలో స్థానం తప్పకుండ కల్పించాలని కోరుతూ పూజలు నిర్వహించినట్లు కిరణ్ కుమార్ తెలిపారు.

## ఎమ్మెల్యే బాలునాయక్‌కు మంత్రి పదవి ఇవ్వాలి

**ప్రజాపక్షం/చందంపేట :** దేవరకొండ ఎంఎల్‌ఏ నేనావత్ బాలునాయక్‌కు మంత్రి మండలిలో చోటు కల్పించాలని యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు వంశీకృష్ణ శర్మ గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజకీయంలో ఎంపిటిసిగా, మార్కెట్ కమిటి చైర్మన్‌గా, రెండు సార్లు ఎంఎల్‌ఏగా, జిల్లా పరిషత్ చైర్మన్‌గా సుదీర్ఘ అనుభవం ఉన్న లంబాడ జాతి ముద్దు బిడ్డ అయిన ఎంఎల్‌ఏ బాలునాయక్‌కు మంత్రి పదవి ఇవ్వాలని దేవరకొండ ప్రాంతం అన్ని రంగాలలో వెనుకబడి ఉందని ఈ ప్రాంతంలో గిరిజన జనాభ అధికంగా ఉండడం వలన ఈ ప్రాంతాని చెందిన ఎంఎల్‌ఏ బాలునాయక్‌కు మంత్రి పదవి ఇస్తే దేవరకొండ అన్ని రంగాలలో అభివృద్ధి చేందుతుందని ఆయన అన్నారు.

## నెంబర్ ప్లేట్ లేని వాహనలపై ప్రత్యేక నిఘా

**ప్రజాపక్షం/వేములపల్లి :** నెంబర్ ప్లేట్ లేని వాహనాలపై ప్రత్యేక నిఘా ఉందని ఎస్ఐ విజయ్ కుమార్ అన్నారు. గురువారం మండలంలోని రావులపెంట సల్కునూరు గ్రామాలలో ప్రజలతో అవగాహన సదస్సును ఏర్పాటు చేసి గంజాయి గుట్కా డ్రగ్స్ లాంటి మాదక ద్రవ్యాలకు అలవాటు పడి యువత పెడదారులు పడుతున్నారని దాంతో గ్రామాలలో లోని ప్రజలు భయభ్రాంతులతో బ్రతుకుతున్నారని అలాంటి యువతపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీనివాస శర్మ ఎంపిడిఓ శారదా దేవి, ఆయా గ్రామాల ప్రజలు రాజకీయ నాయకులు తదితరులు ఉన్నారు.

# నిబంధనలు పాటించేలా చర్యలు తీసుకోవాలి



ప్రజాపక్షం/హుజూర్‌నగర్: అగ్నిప్రమాదాలు జరగకుండా అన్ని సంస్థలు నిబంధనలు పాటించేలా చర్యలు తీసుకోవాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నవీన్ ఫైర్ ఆఫీసర్ సుబ్బారామ్‌రెడ్డికి గురువారం వినతిపత్రం అందచేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో పలు సంస్థలు నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు జరిపారన్నారు. ముఖ్యంగా పాఠశాలలు, ఆస్పత్రులు, కళాశాలలు నిబంధనలు పాటించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి మీసాల వీరబాబు, జిల్లా కమిటీ సభ్యులు గొబ్బి అభిరామ్ పాల్గొన్నారు.

# ఆర్‌టిసి బస్సుకు తప్పిన పెనుప్రమాదం



ప్రజాపక్షం/చింతలపాలెం: మండలంలోని శోభనాద్రిగూడెం గ్రామానికి వెళ్లే మూల టర్నింగ్ వద్ద ఆర్టీసీ బస్సు గురువారం అదుపు తప్పింది.ఆర్టీసీ డ్రైవర్ అప్రమత్తతో పెనుప్రమాదం తప్పింది.ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తున్న ఎవరికి ఎటువంటి గాయాలుకాలేదు.ఇటీవల కురుస్తున్న వర్షంతో పాటు వివిధ వాహనాలలో తరలిస్తున్న నల్ల మట్టి రోడ్డుమీద పడటంతో రోడ్డు అంతా మట్టిమయం కావడంతో ఆర్టీసీబస్సు టైర్లు జారీ బస్సు పక్కకు దూసుకపోయింది.

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించాలి

ప్రజాపక్షం/డిండి : ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యానికి వచ్చే ప్రజలకు, రోగులకు మెరుగైన ప్రభుత్వ వైద్యం అందించాలని డిప్యూటీ డిఎంహెచ్‌వో డా. కృష్ణ కుమారి తెలిపారు. గురువారం ఆమె డిండి పిహెచ్‌సిని పరిశీలించారు. ప్రభుత్వ ఆదేశానుసారం ప్రజలకు ఆసుపత్రులలో డాక్టర్లు, సిబ్బంది అందుబాటులో ఉండాలని సూచించారు. డిండి పిహెచ్‌సి గతానికి ఇప్పటికి చాలా మెరుగు పడిందని ఇలాగే ప్రజల్లో ప్రభుత్వ వైద్యంపై నమ్మకం కల్పించాలని సూచించారు. సిబ్బందికి సలహాలు, సూచనలు చేశారు. మండల వైద్యాధికారి డా. శైలి, సిబ్బంది పాల్గొన్నారు.

# దొడ్డి కొమరయ్య వర్ధంతిని జయప్రదం చేయాలి



ప్రజాపక్షం/తుంగతుర్తి: జూలై 4న మండల కేంద్రంలో జరిగే తెలంగాణ సాయుధ పోరాట యోధుడు కామ్రేడ్ దొడ్డి కొమరయ్య వర్ధంతిని జయప్రదం చేయాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నియోజకవర్గ కార్యదర్శి ఎర్ర అఖిల్ కుమార్ పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలో దొడ్డి కొమరయ్య వర్ధంతి సభ గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాటి నిజాం పాలనలో ఖాసీం రిజ్వీ సైన్యం అండదండలతో గ్రామాల్లో దొరలు, పెత్తందారులు, దేశ్‌ముఖ్‌ల పరిపాలనలో ప్రజలు ఎంతో ఎన్నో ఇబ్బందులు పడ్డారని చెప్పారు. వారికి ఎదురొడ్డి దొడ్డి కొమరయ్య ఎన్నో పోరాటాలు నిర్వహించారని గుర్తు చేశారు. మండల కేంద్రంలో జరిగే వర్ధంతి సభ, ర్యాలీలో కమ్యూనిస్టులు భారీగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ నాయకులు పేర్ల నాగయ్య, వెల్పుల లక్ష్మయ్య, నరసయ్య, దుర్గయ్య, పరశురాం, సుధాకర్, భిక్షం, అంజయ్య, విజయ్ రెడ్డిలు పాల్గొన్నారు.

# పోచంపల్లి అర్బన్ బ్యాంక్ పాలకవర్గాన్ని అభినందించిన ఎమ్మెల్యే



ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి: నూతనంగా ఎన్నికైన పోచంపల్లి కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ చైర్మన్ తడక రమేష్‌తో పాటు ప్యానెల్ డైరెక్టర్లను భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి శాలువాతో సత్కరించి అభినందించారు.హైదరాబాద్ లోని ఎమ్మెల్యే నివాసంలో చైర్మన్ గా ఎన్నికైన తన ప్యానల్ డైరెక్టర్లతో ఎమ్మెల్యేను గురువారం మర్యాదపూర్వకంగా కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించి పుష్ప గుచ్చాలనిచ్చి కృతజ్ఞతలు తెలిపారు. ఈ నేపథ్యంలోఎమ్మెల్యే మాట్లాడుతూ బ్యాంక్ అభివృద్ధి కోసం బాధ్యతాయుతంగా నిస్వార్ధంగా పనిచేసి బ్యాంకును అగ్రగామిగా నిలపాలని ఖాతాదారులకు మెరుగైన బ్యాంకు సేవలను అందించాలని కోరారు. గెలిచిన డైరెక్టర్లు అందరూ కాంగ్రెస్ పార్టీకి చెందిన వారే కావడంతో హర్షం వ్యక్తం చేస్తూ అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ వైస్ చైర్మన్ భారత రాజేంద్రప్రసాద్, డైరెక్టర్స్ సూరెపల్లి రమేష్, రాపోలు వేణు, ఏలే హరిశంకర్, కొండమడుగు ఎల్ల స్వామి, కర్నాటి భార్గవి, టై అండ్ డై అధ్యక్షులు భారత లవ కుమార్, కూడికల బాలనర్సింహ, కొట్టం కరుణాకర్ రెడ్డి,గుండు ఉప్పలయ్యలు పాల్గొన్నారు.

# విద్యుదాఘాతంతో ఒకరు మృతి

ప్రజాపక్షం/అనంతగిరి: విద్యుదాఘాతంతో ఒకరు మృతి చెందిన సంఘటన గురువారం మండలంలోని వసంతాపురం గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్ఐ నవీనకుమార్ తెలిపిన వివరాల ప్రకారం వసంతపురం గ్రామానికి చెందిన బానోతు సోమ్లా అదే గ్రామానికి చెందిన ప్రసాదరావు ఇంటి వద్ద పనిచేస్తూ రోజువారి జీవనాన్ని కొనసాగిస్తున్నాడని, రోజువారీగా ఉన్న పనుల నిమిత్తం ఇంటి వద్ద పనిచేస్తుండగా ఆములూరి రామయ్య మామిడి తోట వద్ద ఉన్న ఫెన్సింగ్‌కు విద్యుత్ తీగలు తగలడంతో అక్కడికక్కడే మృతిచెందాడని తెలిపారు.అనంతరం అక్కడ ఉన్న గద్దె ప్రసాదరావు భార్య పద్మ అన్న అయిన హన్మంతు వెంకటయ్యకు సమాచారం ఇవ్వగా విద్యుత్ అధికారులకు సమాచారం ఇవ్వడంతో ఎల్‌సి తీస్కోని వెంటనే విద్యుత్‌ను బంద్ చేయడం జరిగిందన్నారు.స్థానికులు గతవారం పది రోజుల నుండి అట్టి ఫెన్సింగ్‌కు విద్యుత్ వస్తుందని తెలిపారన్నారు. ఈ ప్రమాద ఘటనపై చొరవ తీసుకుని మృతుని కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు.మోటార్‌కు వెళ్లే సర్వీస్‌వైరు ఫెన్సింగ్ ఇనుప తీగకు తగలడంతో విద్యుత్ సరఫరా కావడంతో విద్యుత్ శాఖ సిబ్బంది విద్యుత్ సరఫరాను నిలిపివేశారు.కాగా ప్రమాద సంఘటన ప్రాంతాన్ని ఎస్ఐ పరిశీలించారు. ఈ ఘటనపై మృతుని కుమారుడు రామకృష్ణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా విజయలక్ష్మీ



ప్రజాపక్షం/నేరేడుచర్ల: నేరేడుచర్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా బెల్లంకొండ విజయలక్ష్మీ , వైస్ చైర్మన్‌గా తాళ్ల సురేష్‌రెడ్డి గురువారం బాధ్యతలు స్వీకరించారు. మార్కెట్ కమిటీ కార్యాలయంలో పాలకవర్గ సభ్యులు,అధికారులు,కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించినంతరం బాధ్యతలు స్వీకరించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు వ్యవసాయ మార్కెట్ కకిటీ చైర్మన్,వైస్ చైర్మన్‌లను శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొణతం చినవెంకటరెడ్డి, జడ్‌పిటిసి రాపోలు నరసయ్య,మున్సిపల్ చైర్మన్ జచ్చల కూరి ప్రకాష్,మున్సిపల్ వైస్ చైర్మన్ అలక సరితసైదిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ కట్ట రామారావు,మోతీలాల్‌నాయక్, భూక్యా గోపాల్‌నాయక్,మండల ప్రధాన కార్యదర్శి పెద్దపంగ అజయ్‌కుమార్, సిద్ధపంగ రామకృష్ణ, పాండునాయక్, ఖాదర్,కౌన్సిలర్లు,ఎంపిటిసిలు,మాజీ సర్పంచ్‌లు, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# బాలునాయక్‌కు మంత్రి, శంకర్‌నాయక్‌కు ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలి

ప్రజాపక్షం/మిర్యాలగూడ: దేవరకొండ ఎమ్మెల్యే, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, గిరిజన నేత నేనావత్ బాలునాయక్‌కు మంత్రి పదవిని, డీసీసీ అధ్యక్షుడు కెతావత్ శంకర్‌నాయక్‌కు ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలని బంజారా సంగం జిల్లా అధ్యక్షుడు మాలోతు దశరథ్‌నాయక్ అన్నారు. గురువారం ఆయన స్థానికంగా మాట్లాడుతూ జనాభాలో పది శాతం ఉన్న గిరిజనులకు ప్రభుత్వం ప్రాధాన్యత కల్పించాలన్నారు. నిత్యం అందుబాటులో ఉండి ప్రజా సమస్యలను పరిష్కరిస్తున్న బాలునాయక్, శంకర్‌నాయక్‌లకు సముచిత స్థానం కల్పించాలన్నారు. కార్యక్రమంలో మాన్యనాయక్, సీతారాంనాయక్, కృష్ణనాయక్, నానినాయక్, రామచంద్రనాయక్, శ్రీనునాయక్ తదితరులు పాల్గొన్నారు.

# చిల్కమర్రి సర్పంచ్‌కి జాతీయ ఉత్తమ అవార్డు



ప్రజాపక్షం/పెద్దఅడిశర్లపల్లి : బహుజన సాహిత్య అకాడమీ వారు అందించే అవార్డులో భాగంగా గుడిపల్లి మండలంలోని చిల్కమర్రి గ్రామపంచాయతీ సర్పంచ్ కేతవత్ విజయలక్ష్మి మున్న నాయక్ జాతీయ అవార్డుకు ఉత్తమ సర్పంచిగా ఎన్నికయ్యారు.గ్రామ పంచాయతీలో సిసి రోడ్ల నిర్మాణం, వీధిలైట్లు, పరిసరాల పరిశుభ్రత, హరితహారంలో మొక్కలు నాటడం, మెడికల్ క్యాంపులు, ఇంటింటికి నల్ల ఏర్పాటు,స్మశాన వాటిక నిర్మాణం అదేవిధంగా సొంత ఖర్చుతో దేవాలయాల నిర్మాణంలో భాగంగా సమాజ సేవ చేసినందుకు గాను 2024 సంవత్సరానికి ఉత్తమ సర్పంచిగా ఎంపిక చేయడం జరిగింది.దాంతో ఈ నెల 25న హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటు చేసిన బహుజన వెస్టర్న్ రైటర్స్ ఏడవ రాష్ట్రస్థాయి సమావేశంలో జాతీయ చైర్మన్ నల్ల రాధాకృష్ణ అవార్డును అందజేశారు.ఈ సమావేశానికి వివిధ రాష్ట్రాల నుండి దాదాపు 200 మంది డెలిగేట్స్ హాజరయ్యారు.

# కాంగ్రెస్ పార్టీ కార్యకర్తకు అండగా ఉంటా : రాంరెడ్డి సర్వోత్తంరెడ్డి



ప్రజాపక్షం/తుంగతుర్తి: కాంగ్రెస్ పార్టీ ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తంరెడ్డి అన్నారు. మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్‌కె సయ్యద్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం కుటుంబ సభ్యులకు ఆర్థికసాయం అందజేశారు. తమ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. అనంతరం మండల కేంద్రానికి చెందిన షేక్ లాల్ కుమారుడికి ఇటీవల శస్త్ర చికిత్స జరగడంతో వారిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట నాయకులు పెండెం రాంమూర్తి, రాంబాబు, అజయ్, రాము, సూరయ్య, నరేష్, వెంకన్న, శ్రీరాములు, వెంకన్న ఉన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ తప్పనిసరి



ప్రజాపక్షం/పెన్‌పహాడ్: ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ తప్పనిసరి అని జెడిపిటిసి మామిడి అనిత అంజయ్య అన్నారు. గురువారం మండలంలోని అనంతారం వైద్య ఆరోగ్య సబ్ సెంటర్‌లో పని చేసి పదవి విరమణ పొందిన ఎఎన్‌ఎం జానమ్మను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కరోన కష్టకాలంలో తన ఆరోగ్యాన్ని పనంగా పెట్టి జానమ్మ ప్రజలకు వైద్య సేవలు అందించారన్నారు. 30 సంవత్సరాల పాటు ఆమె ప్రజలకు అందించిన వైద్య సేవలు అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ స్రవంతి, సూపరింటెండెంట్ చంద్రశేఖర్, ఎంపిటిసి మామిడి రేవతి, పంచాయతీ కార్యదర్శి రాజేష్, మంగమ్మ, వెంకటరమణ, ఆశ కార్యకర్తలు సబిత, శ్రీలక్ష్మి , బేగం పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి జీవనజ్యోతి యోజన చెక్కు పంపిణీ



ప్రజాపక్షం/పెద్దఅడిశర్లపల్లి : మండల కేంద్రానికి చెందిన వట్టిపు మల్లమ్మకు గురువారం ఏపీజీవీబీ బ్యాంక్ మేనేజర్ ఎన్.రమేష్ రెడ్డి రెండు లక్షల రూపాయల చెక్కును అందజేశారు.ప్రధానమంత్రి జీవన జ్యోతి యోజన పథకానికి గాను వట్టపు రామయ్య బీమా చేశాడు.దాంతో ఇటీవల కాలంలో అతను మరణించడంతో నామిని అయిన భార్య మల్లమ్మకు రెండు లక్షల రూపాయల చెక్కును బ్యాంకులో సిబ్బందితో కలిసి అందజేశారు.ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ ఈ.బి.సంతోష్ కుమార్,క్యాషియర్ వై.వి.చంద్ర,అటెండర్ చల్ల కృష్ణయ్య యాదవ్ లు పాల్గొన్నారు.

# తాత్కాలిక అతిథి అధ్యాపకుల నియామకానికి దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాపక్షం/హుజూర్‌నగర్: సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2024-2025 విద్యా సంవత్సరానికి తాత్కాలిక అతిథి అధ్యాపకుల నియామకానికి అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ భీమార్జున్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో కోరారు. కంప్యూటర్ సైన్స్ కంప్యూటర్ అప్లికేషన్‌లో ఒక పోస్టు ఖాళీ ఉందని తెలిపారు. పిహెచ్‌డి,నెట్,సెట్, బోధనా అనుభవం కలిగిన వారికి ప్రాధాన్యత ఉంటుందన్నారు. అభ్యర్థులు జూలై 5వ తేదీలోపు కళాశాల కార్యాలయంలో నేరుగా దరఖాస్తు చేసుకోవాలని కోరారు.ఈ నియామకం కమిషనర్ కళాశాల విద్యా జారీచేసిన ఉత్తర్వులను లోబడి ఉంటాయన్నారు.

## మాజీ సిఎం కెసిఆర్‌ను కలిసిన ర్యాకల శ్రీనివాస్



**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** మాజి సిఎం కెసిఆర్‌ను బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు ర్యాకల శ్రీనివాస్ గురువారం ఎర్రవెల్లిలోని ఫాంహౌజ్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లాకు సంబందించిన, భువనగిరి మండలంకు సంబందించిన పలు అభివృద్ధి పనుల గురించి కేసిఆర్ దృష్టికి తీసుకువెళ్లారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

## పీడీ యాక్ట్ నమోదు

**ప్రజాపక్షం/వలిగొండ :** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం వేములకొండ గ్రామానికి చెందిన వేముల నరేందర్ పై పలు పాత కేసులు ఉండడంతో రాచకొండ సిపి ఆదేశాలకు మేరకు పీడీ యాక్ట్ నమోదు చేసినట్లు రామన్నపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ తెలిపారు. నల్గొండ జిల్లా కారాగారంలో నేరస్థుడికి డిటెన్యూ ఉత్తర్వును అందించడం ద్వారా అతనిని నిర్ణీత సెంట్రల్ జైలు, చెర్లపల్లిలో ఉంచారు.

## వాతావరణ మార్పులపై అవగాహన సదస్సు



**ప్రజాపక్షం/మోట కొండూర్ :** మొక్కలు పెంచుదాం పర్యావరణాన్ని పరిరక్షిద్దామని యాక్షన్ఎయిడ్ హ్యూమన్ రైట్స్ డిఫెండర్ సురుపంగ శివలింగం అన్నారు. మండలకేంద్రంలోని మహాత్మా జ్యోతిరావు పూలే తెలంగాణ బీసీ సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాలలో క్లైమెట్ చేంజ్ పై అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా శివలింగం మాట్లాడుతూ క్లైమెట్ చేంజ్ వల్ల ప్రపంచంలో పెను ప్రమాదాలు సంభవిచే అవకాశాలు ఉన్నాయని గాలి, నీరు కూడా కాలుష్యం అవుతున్నాయని అన్నారు. నియంత్రణ చేయడం కోసం ప్లాస్టిక్ వాడకం తగ్గించాలని, ఎలక్ట్రానిక్ వస్తువుల వినియగాన్ని కూడా అవసరానికి మించి వాడకుండ చూడాలని, అడవులను సంరక్షించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమాలలో ఉపాధ్యాయనిలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## హెచ్చరిక బోర్డులు, స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలి

**ప్రజాపక్షం/వలిగొండ :** వలిగొండ తొర్రూర్ డబుల్ రోడ్డు వెడల్పులో భాగంగా అంబేద్కర్ విగ్రహం నుండి పవిత్రాత్మ పాఠశాల వరకు ఏర్పాటుచేసిన డివైడర్‌కు ఎలాంటి హెచ్చరికల బోర్డులు, స్పీడ్ బ్రేకర్స్ లేకపోవడంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని వెంటనే హెచ్చరిక బోర్డులు స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఎం ఆధ్వర్యంలో పవిత్రాత్మ పాఠశాల ఆవరణలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు తుర్కపల్లి సురేందర్, మెరుగు వెంకటేశం,మండల నాయకులు రాధారపు మల్లేశం, కొండూరు సత్తయ్య,రంగారెడ్డి, సలిగంజి మురలీ కృష్ణ,నర్సింహ,ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.



## మొసలి కన్నీరు కారుస్తున్న బిఆర్ఎస్ నేతలు



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** తెలంగాణలో అధికార అహంకారంతో గతంలో ఇతర పార్టీల ఎంఎల్‌ఏలు, ఎంపిలతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులను సైతం తమ పార్టీలోకి మార్చుకొని ప్రజాస్వామ్యాన్ని కూనీ చేసిన బిఆర్ఎస్ నేతలు నేడు మొసలి కన్నీరు కార్చడం సిగ్గు చేటు అని కాంగ్రెస్ అధికార ప్రతినిధి పాశం నరేష్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో అధికారం కోల్పోయిన బిఆర్ఎస్ లోకసభ ఎన్నికలలో బిజెపి విజయం కోసం లాలూచీపడి బలహీనమైన అభ్యర్థులను పోటీలో నిలిపి పార్టీ పతనానికి కెసిఆర్ కారకుడు అనే విషయాన్ని బిఆర్ఎస్ శ్రేణులు గ్రహించాలన్నారు. రాష్ట్రంలో కనీసం ఒక్క లోక్ సభ స్థానంలో కూడా పార్టీ అభ్యర్థిని గెలిపించుకోలేని కెసిఆర్ నాయకత్వం పట్ల ప్రజలలో చివరికి సొంత పార్టీ నాయకులలో కూడా ఆ పార్టీపై నమ్మకం సన్నగిల్లిందని పేర్కొన్నారు. ఇప్పటికైనా బిఆర్ఎస్ నేతలు కాంగ్రెస్‌పై చేస్తున్న అసత్యపు ప్రచారాలు మానుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమం, అభివృద్ధికి సహకరించాలని కోరారు.

## ఆర్గానిక్ వ్యవసాయ పంటలు ఆరోగ్యదాయకం



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** ఆర్గానిక్ వ్యవసాయం ద్వారా పంటలు, కూరగాయల పెంపకం చేయాలని తద్వారా ప్రజల ఆరోగ్యం కాపాడడంలో ఈ వ్యవసాయం ప్రముఖ పాత్ర వహిస్తుందని సేవ్ ఫౌండేషన్ స్వచంద సంస్థ సీఈఓ మూల క్రిష్ణ తెలిపారు. గురువారం స్వామి రామానంద తీర్థ గ్రామీణ సంస్థ ఆధ్వర్యంలో సంస్థ డైరెక్టర్ సాయి లక్ష్మి అధ్యక్షత జరిగిన రైతు అవగాహన సదస్సు కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. రైతులు,విద్యార్థులు అధిక సంఖ్యలో హాజరైన ఈ సదస్సులో జీవ ఎరువుల వాడకం ద్వార భూమిని సారవంతం చేసి అధిక దిగుబడిని సాధించవచ్చని అన్నారు. ప్రస్తుత పరిస్థితులలో రసాయన ఎరువుల వాడకం తగ్గించటం ద్వారా ప్రజల ఆరోగ్యాలను కాపాడగలుగుతామని చెప్పారు. సాంకేతిక, అధునాతన పనిముట్లు వాడకం ద్వారా రైతు మీద పని భారం పడకుండా కూలీల ఖర్చులు తగ్గించగలుగుతామని అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జీవ ఎరువులు ఎలా తయారు చేయాలో ప్రాక్టికల్‌గా చేసి చూపించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఉద్యోగులు ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## లైట్ వెయిట్ ఇటుకల తయారీ కంపెనీ ప్రారంభం



**ప్రజాపక్షం/తుర్కపల్లి:** మండలంలోని రుస్తాపూర్ గ్రామంలో జేపీఆర్ లైట్ వెయిట్ ఇటుకల తయారీ కంపెనీని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య గురువారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ప్రారంభించడానికి విచ్చేసిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యను కంపెనీ యజమానులు ఘన స్వాగతం పలికారు. కంపెనీని ప్రారంభించిన తర్వాత కంపెనీలో ఇటుకల తయారీ విధానాన్ని పరిశీలించి ప్రజలకు అందుబాటులో ఉన్న ఇటుకలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మధుసూదన్ రెడ్డి, చాడ భాస్కర్ రెడ్డి, కొమిరిశెట్టి నర్సింహులు, భాస్కర్ నాయక్, సోన్నాయిల రఘు, రాజారామ్ నాయక్, గడ్డమీది నిఖిక్, బాబు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## మదర్ డైరీ పాల సొసైటీ చైర్మన్‌గా ఎన్నిక

**ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం :** మండలంలోని జనగాం గ్రామంలో మదర్ డైరీ పాల సొసైటీ ఎన్నికల అధికారి మామిళ్ల గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలోఎన్నికలు నిర్వహించారు. చైర్మన్‌గా మంచాల జంగయ్య 3వ సారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. డైరెక్టర్లుగా కొండూరు ముత్యాలు, ఎల్లయ్య, రాములు, శ్రీను, చంద్రమ్మ, తండ మల్లేష్, బైకని ఐలయ్య, నర్సింహా, మంచాల నర్సింహా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ నాణ్యమైన పాలతో ప్రభుత్వం నుండి వచ్చే ప్రోత్సహ కాలను అందిస్తానని ప్రభుత్వం ఇచ్చే ఇన్సెంటివ్ నాలుగు రూపాయలు ఉత్పత్తిదారులకు అందిస్తానని అన్నారు.

## కార్మికుల కోర్కెల దినంను జయప్రదం చేయండి



**ప్రజాపక్షం/నేరేడుచర్ల:** జూలై 10న జరిగే కార్మికుల కోర్కెల దినంను జయప్రదం చేయాలని సిఐటియూ జిల్లా ప్రధాన కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు కార్మికులకు పిలుపునిచ్చారు.గురువారం పట్టణంలోని అరబండిభవన్‌లో నియోజకవర్గ సిఐటియూ జిల్లా నాయకుల సమావేశం కందగట్ల అనంత ప్రకాష్ అధ్యక్షతన జరిగింది.ఈసందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సిఐటియూ అఖిల భారత కమిటీ పిలుపు మేరకు జూలై 10న జిల్లావ్యాప్తంగా అన్ని మండల, పట్టణ ,పారిశ్రామిక కేంద్రాలతో పాటు జిల్లా కేంద్రాల్లో ధర్నాలు నిర్వహించి ధర్నాలో కార్మికులంతా పాల్గొని జయప్రదం చేయాలన్నారు.కేంద్రంలో మూడవ సారి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం బొగ్గుల బ్లాకుల వేలం ప్రక్రియను వేగవంతం చేసిందని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక హక్కులను కాలరాస్తున్న వేళ కార్మిక హక్కులను కాపాడుకోవడానికి దేశవ్యాప్తంగా కార్మిక పోరాటాలు ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో సిఐటియూ జిల్లా ఉపాధ్యక్షులు శీలం శ్రీను,యలక సోమయ్య గౌడ్, జిల్లా నాయకులు షేక్ యాకూబ్, వరలక్ష్మీ,సైదులు,నీల రామ్మూర్తి పాల్గొన్నారు.

## వైద్య ఖర్చులకు రూ.2.5 లక్షలు మంజూరు

**ప్రజాపక్షం/తిరుమలగిరి:** మండలంలోని వెలిశాల గ్రామానికి చెందిన పల్లె యాకమల్లు గౌడ్ అనారోగ్య సమస్యతో బాధపడుతూ ప్రభుత్వ సహాయం కోసం దరఖాస్తు చేసుకోగా రాష్ట్ర రోడ్డు భవనాలు, సినిఫోటోగ్రాఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి స్పందిస్తూ రూ. 2.5లక్షల ఎల్ఓసిని ప్రభుత్వం నుండి మంజూరు చేయించారు. గురువారం నిమ్స్ వైద్యులతో చర్చలు జరిపి యాకమల్లుకు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. ప్రభుత్వం నుండి సహాయం అందించేలా సహకరించిన ఎమ్మెల్యే మందుల సామేల్, నాయకులు కుంభం సతీష్ గౌడ్, రమేష్ గౌడ్‌లకు కుటుంబ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## తాటిచెట్టుపై నుండి పడి గీత కార్మికుడికి గాయాలు



**ప్రజాపక్షం/ రామన్నపేట:** మండలంలోని సిరిపురం గ్రామానికి చెందిన పబ్బు నరసింహా కుల వృత్తిలో భాగంగా తాటిచెట్టు ఎక్కుతూ ప్రమాదవశాత్తు జారిపడడం తో స్థానికులు గమనించి రామన్నపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా డాక్టర్లు పరిశీలించి పరిస్థితి విషమంగా ఉందని తెలపడంతో హైద్రాబాద్‌లోని కామినినేని తరలించార. ఈ సందర్భంగా తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బావండ్లపల్లి బాలరాజు, నాయకులు కూనూరు మల్లేశం, ఎర్ర రవీందర్, కూనూరు గణేష్‌లు మాట్లాడుతూ నరసింహా కుటుంబానికి ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా చెల్లించి ఆదుకోవాలని కోరారు.

## అంజయ్య స్వామిని అభినందించిన అడిషనల్ కలెక్టర్



**ప్రజాపక్షం/ఆలేరు :** యాదాద్రి భువనగిరి జిల్లాలోని గ్రామపంచాయతీ కార్యాలయాల సందర్శన నిమిత్తమై గురువారం జిల్లాలోని కాచారం గ్రామపంచాయతీ కార్యాలయాన్ని జిల్లా అడిషనల్ కలెక్టర్ జి.గంగాధర్ సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో స్థాపించిన గాంధీ విగ్రహ దాత డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి ఎదురవడంతో అక్కడ ఉన్న గ్రామ ప్రజలు అధికారుల సమక్షంలో డాక్టర్ వంగపల్లి అభినందించారు. కాచారం గ్రామానికి వచ్చిన కలెక్టర్‌ను డాక్టర్ వంగపల్లి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏసిఎల్‌పి, డిపిఓ, ఎంపీడీవో, ఎంపీఓ, పంచాయతీ సెక్రెటరీ తదితర అధికారులు పాల్గొన్నారు.

## దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/తుర్కపల్లి:** మండలంలోని ఇబ్రహీంపూర్ బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు బూరుగు మధుసూదన్ రెడ్డి తండ్రి బూరుగు పెంటల్ రెడ్డి దశదిన కర్మలో ఆలేరు మాజీ శాసన సభ్యురాలు గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు కల్లూరి రామచంద్రారెడ్డి పాల్గొని పెంటల్ రెడ్డి చిత్ర పటానికి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను ఓదార్చి సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పిన్నపురెడ్డి నరేందర్ రెడ్డి, సెక్రటరీ జనరల్ షాగర్ల పరమేష్ యాదవ్, ఎంపిటిసి గిద్దె కరుణాకర్, మాజీ ఎంపీపీ బబ్బురి రవీంద్రనాథ్ గౌడ్, మాజీ ఎంపిటిసిలు కొండం రఘురాములు గౌడ్, రాజయ్య యాదవ్,నాయకులు కల్లూరి ప్రభాకర్ రెడ్డి, భాస్కర్ నాయక్, బిచ్చు నాయక్,రాసాల ఐలేష్ యాదవ్, గుండా ప్రభాకర్,జిట్టా రాజు యాదవ్, గిద్దె సుధాకర్, ఎద్దు నర్సింలు, పురుషోత్తం రెడ్డి, బచ్చల కిషన్ రావు, గుండా సత్తయ్య, రాజేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులు రుణాలను సకాలంలో చెల్లించాలి : జిల్లాల శేఖర్ రెడ్డి



**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం):** రైతులు సహకార సంఘం నుండి తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించాలని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి కోరారు. గురువారం మండల కేంద్రంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతులకు సహకార కేంద్రం నుండి అందజేస్తున్న విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గంధమల్ల జహంగీర్, డైరెక్టర్లు రైతులు తదితరులు పాల్గొన్నారు.